"మధురమైన పిల్లలూ - తండ్రిని మరియు చక్రాన్ని స్మృతి చేయండి, నోటితో ఏమీ అనవలసిన అవసరం లేదు, కేవలం ఈ నరకము నుండి మనసు తొలగించినట్లయితే మీరు సదా నిరోగిగా అయిపోతారు"

ప్రశ్న:- తండ్రి డైరెక్టుగా వచ్చి తమ పిల్లల శ్రేష్ఠ ప్రారబ్ధాన్ని తయారుచేసేందుకు ఏ సలహానిస్తారు?

జవాబు:- పిల్లలూ, ఇప్పుడు మీదంతా సమాప్తం కానున్నది. ఏదీ ఉపయోగపడదు, అందుకే సుదాముని వలె తమ భవిష్య ప్రారబ్ధాన్ని తయారుచేసుకోండి. తండ్రి డైరెక్టుగా వచ్చారు కావున తమదంతా సఫలం చేసుకోండి. హాస్పిటల్ మరియు కాలేజిని తెరవండి, దీని ద్వారా అనేకుల కళ్యాణము జరుగుతుంది. అందరికీ మార్గం తెలియజేయండి. శ్రీమతముపై సదా నడుస్తూ ఉండండి.

ఓంశాంతి. అనంతమైన తండ్రి పిల్లలకు అర్థం చేయిస్తున్నారు. ఎవరైతే తెలివిహీనులుగా ఉంటారో, వారికే అర్థం చేయించడం జరుగుతుంది. మీకు తెలుసు, తప్పకుండా అందరూ పతితులుగా ఉన్నారు మరియు పతిత-పావనుడైన తండ్రిని స్మృతి చేస్తారు. పతిత మనుష్యులను తప్పకుండా తెలివిహీనులు అని అంటారు. అందరూ పిలుస్తారు, ఓ పతిత-పావనా, వచ్చి మమ్మల్ని పావనంగా తయారుచేయండి. భారతవాసులకు తెలుసు, సత్యయుగములో ఈ భారత్ పావనంగా ఉండేది. పావన గృహస్థ ధర్మం ఉండేది, ఈ సమయంలో పతిత గృహస్థ అధర్మం ఉంది. ధర్మాత్ములు అని పావనమైనవారినే అంటారు. ఈ భారత్ లో 5,000 సంవత్సరాల క్రితం లక్ష్మీ-నారాయణుల రాజ్యం ఉన్నప్పుడు, దానిని పావన రాజ్యము అని అనేవారు. నరుడు మరియు నారి ఇరువురూ పావనంగా ఉండేవారు. తండ్రి కూర్చుని అర్థం చేయిస్తారు, అర్ధకల్పం నుండి భక్తి మార్గం నడిచింది. జప-తపాదులు మొదలైనవి చేయడము, వేదాలు అధ్యయనం చేయడము, ఇవన్నీ భక్తి మార్గము, వీటి ద్వారా నన్ను ఎవరూ పొందలేరు. తండ్రినైన నా గురించి తెలియనే తెలియదు. వీటన్నింటి ద్వారా సమయము వ్యర్థము, శక్తిని వ్యర్థము చేస్తారు. ద్వాపరము నుండి భక్తి మార్గం ప్రారంభమవుతుంది. అప్పుడు దేవతలు వామ మార్గంలోకి వెళ్ళిపోతారు. లక్షలు, కోట్లు ఖర్చు చేసి దేవతల మందిరాలను నిర్మిస్తారు. సోమనాథ మందిరం ఎన్ని వజ్ర-వైఢూర్యాలతో అలంకరించబడి ఉండేది. ఆ సమయం యొక్క లెక్క అనుసారముగా కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఉండకపోవచ్చు ఎందుకంటే ఆ సమయంలోనైతే వజ్ర-వైఢూర్యాలు మొదలైనవాటికి ధర ఎక్కువ ఏమీ ఉండేది కాదు. ఈ సమయంలో ఒకవేళ ఆ మందిరం ఉన్నట్లయితే అపారమైన పదమాల ఆస్తి అవుతుంది.

ఇప్పుడు తండ్రి అర్థం చేయిస్తారు, మధురమైన పిల్లలూ - వేద శాస్త్రాలు అధ్యయనం చేయడము, ఇది భక్తి, దానిని జ్ఞానము అని అనరు. సత్యయుగములో తీర్థ యాత్రలు మొదలైనవాటిని నమ్మడం ఉండదు. గంగ-యమున నదులైతే సత్యయుగములో కూడా ఉన్నాయి. ఇప్పుడు కూడా ఉన్నాయి. సత్యయుగములో నదులు ఏమీ తీర్థ యాత్రలు చేయడానికి ఉండేవి కావు. తండ్రి అయితే జ్ఞాన సాగరుడు, వారు కూర్చుని జ్ఞానం ఇస్తారు. అర్ధకల్పము ఈ భక్తి కొనసాగుతుంది. మొదట అవ్యభిచారి భక్తి ఉంటుంది. శివుని పూజనే చేస్తారు. ఆ తర్వాత దేవతలది, ఇప్పుడైతే భక్తి వ్యభిచారిగా అయ్యింది. భక్తి చేస్తూ, శాస్త్రాలు మొదలైనవి చదువుతూ ఉంటారు, కావున అందరూ భక్తులుగా అయిపోయారు. ప్రేయసులు ప్రియుడినైన నన్నొక్కరినే స్మృతి చేస్తారు. భక్తులను రక్షించేవారు భగవంతుడు. తప్పకుండా భక్తిలో కష్టం ఉంటుంది, అందుకే, వచ్చి మమ్మల్ని విముక్తులుగా చేయండి, దుఃఖం నుండి ముక్తి చేయండి, గైడ్ గా అయి ముక్తిధామంలోకి తీసుకువెళ్ళండి అని అంటారు. భగవంతుడు ఎవరు అన్నది వారికి తెలియదు. శివుడు లేక శంకరుని మందిరంలోకి వెళ్తారు. శివ-శంకరులను కలిపేసారు. ఇరువురూ వేర్వేరు, వారు నిరాకారుడు, వీరు సూక్ష్మ శరీరధారి. వారు మూలవతనంలో నివసించేవారు, వీరు సూక్ష్మవతనంలో నివసించేవారు. కావున తండ్రి అర్థం చేయిస్తారు, మందిరంలో ఎద్దును చూపిస్తారు. శివ-శంకరులు ఎద్దుపై స్వారీ చేసేవారని భావిస్తారు. ఇప్పుడు శివుని కోసం, వారు సర్వవ్యాపి అని అంటారు. శివశంకరులు సర్వవ్యాపులు అని ఇలా అనరు. నిరాకారుడైన ఒక్క పరమపిత పరమాత్మనే అంటారు. ఇప్పుడు తండ్రి అంటారు, చూడండి, నిరాకారుడినైన నేను మిమ్మల్ని ఎలా చదివిస్తున్నాను. ఎద్దుపై స్వారీ ఏమైనా జరుగుతుందా. నా స్వారీని ఎద్దుపై ఎందుకు చూపించారు? నేనైతే సాధారణ మనిషి తనువులో ప్రవేశించి వస్తాను. వీరి 84 జన్మల కథను కూర్చుని మీకు వినిపిస్తాను. మీరు కూడా బ్రహ్మా ముఖ వంశావళిగా అయ్యారు. వీరి పేరు భగీరథుడు అనగా భాగ్యశాలి రథము ఎందుకంటే మొట్టమొదట వీరు వింటారు మరియు వీరే సౌభాగ్యశాలి. సత్యయుగములో చాలా కొద్దిమంది ఉంటారు. మిగిలిన ఆత్మలందరూ ఎక్కడి నుండి

వచ్చారో, అక్కడకు తిరిగి తమ ఇంటికి వెళ్ళిపోతారు. ఇది కర్మక్షేత్రము. సృష్టి చక్రం తిరుగుతూ ఉంటుంది. మూలవతనము, సూక్ష్మవతనములో ఈ సత్య, త్రేతాయుగాలు ఉండవు. ఈ డ్రామా చక్రం ఇక్కడ తిరుగుతుంది. అర్ధకల్పం జ్ఞానము సత్య, త్రేతాయుగాలు, అర్ధకల్పం భక్తి ద్వాపర, కలియుగాలు. సత్యయుగములో లక్ష్మి-నారాయణుల రాజ్యం ఉండేది, ఆ తర్వాత లక్ష్మీనారాయణ ది ఫస్ట్, ది సెకెండ్... రాజ్యం నడుస్తుంది. త్రేతాలో చంద్రవంశీయులైన రాముని రాజ్యం ఉంటుంది. సత్యయుగములో 8 జన్మలు, త్రేతాలో 12 జన్మలు. ఈ 84 జన్మల కథను తండ్రే అర్థం చేయిస్తారు. తండ్రి తమ బ్రాహ్మణ పిల్లలనే కలుస్తారు, ఇంకెవ్వరినీ కలవరు. పిల్లలుగా అయ్యారు, అప్పుడే వారిని చదివిస్తారు. తండ్రి అంటారు - నేను మీకు తండ్రిని-టీచరును-సద్గురువుని. సద్గతినిచ్చి తోడుగా తీసుకువెళ్తాను. పావనంగా అయ్యేందుకు చాలా సహజమైన ఉపాయం ఉంది, దానిని మీకు తెలియజేస్తాను. ఇక్కడ కూర్చొని మీరు ఏం చేస్తున్నారు? పిల్లలు అంటారు - బాబా, మేము మిమ్మల్ని స్మృతి చేస్తున్నాము. మీ ఆజ్ఞ ఉంది, నిరంతరం నన్ను స్మృతి చేసే పురుషార్థం చేసినట్లయితే ఈ యోగాగ్నితో మీ వికర్మలు వినాశనమవుతాయి. మళ్ళీ మీరు పవిత్రంగా, సతోప్రధానంగా అవుతారు. ఇప్పుడు మీరు తమోప్రధానంగా ఉన్నారు, స్మృతితోనే మాలిన్యం తొలగుతుంది. కష్టమైన విషయమేమీ లేదు. సదా నిరోగులుగా అయ్యేందుకు ఇది ఎంత సహజమైన యుక్తి. దేవతలు ఎప్పుడూ వ్యాధిగ్రస్తులుగా అవ్వరు. ఈ స్మృతితోనే మీరు నిరోగులుగా అవుతారు. పాపాలు భస్మం అవ్వడంతో మీరు పావనంగా అవుతారు. ఇది చాలా భారీ సంపాదన. నడవండి, తిరగండి, కేవలం నన్ను స్మృతి చేయండి. మొదట ఈ అభ్యాసం చేయాలి. స్మృతి చేయడం ద్వారా మనం 21 జన్మల కోసం నిరోగులుగా అవుతాము. కష్టమైన విషయమేమీ లేదు, కేవలం నన్నొక్కరినే స్మృతి చేయండి. ఇది తండ్రి ఆత్మలతో అన్నారు, ఓ ఆత్మలూ, వింటున్నారా? తండ్రి నోటితో అంటారు, నన్ను స్మృతి చేయండి మరియు ఇంటిని స్మృతి చేయండి. ఇప్పుడు ఈ నరకం సమాప్తం కానున్నది. మన ఇంటికి వెళ్ళాలి. భోజనం చేసే సమయంలో కూడా స్మృతి యొక్క పురుషార్థము చేయండి. మీరు కర్మయోగి కావచ్చు, అయినా కూడా తక్కువలో తక్కువ 8 గంటల వరకు తప్పకుండా చేరుకోండి. 5 నిమిషాలు, 10 నిమిషాలు, అరగంట, ఇలా చార్టును పెంచుతూ ఉండండి. నేను ఎంత సమయం తండ్రిని స్మృతి చేసాను అని చెక్ చేసుకోండి. ఈ తండ్రి నుండైతే వైకుంఠ రాజ్యం లభిస్తుంది. 21 జన్మల కోసం సదా నిరోగిగా అవుతారు. ఇది ఎంత సహజమైన యుక్తి. చక్రం యొక్క నాలెడ్జ్ ను అర్థం చేయించారు - బ్రాహ్మణులు పిలక వంటివారు, దేవత, క్షత్రియ, వైశ్య, శూద్ర, ఈ చక్రాన్ని స్మృతి చేయాలి. బీజము మరియు వృక్షమును స్మృతి చేయండి. ఇప్పుడు మీకు తెలుసు, ఒక్క ధర్మం యొక్క స్థాపన జరిగితే మిగిలిన ధర్మాలు వినాశనమవుతాయి. సత్యయుగములో ఒకే ధర్మం ఉంటుంది. ఇందులోనే మీ శ్రమ ఉంది. తండ్రి అంటారు, బీజమునైన నన్ను స్మృతి చేయండి మరియు వృక్షాన్ని స్మృతి చేయండి. స్థాపన, వినాశనము మరియు పాలన... ఇది చాలా సహజమైనది. సహజయోగము మరియు సహజ జ్ఞానము. బీజము నుండి వృక్షము ఎలా వెలువడుతుంది అన్నది మీ బుద్ధిలో జ్ఞానం ఉంది. గృహస్థములోనే ఉండండి, కానీ పవిత్రముగా ఉండాలి. ఇదైతే మంచిదే కదా. తండ్రి అంటారు, 63 జన్మలు మీరు నరకంలో మునకలు వేస్తూ వచ్చారు, పాపాలు చేసారు, ఇప్పుడు పూర్తిగానే పాపాత్ములుగా అయ్యారు. రావణుడి మతముపై నడుస్తూ వచ్చారు. గాంధీ కూడా రామ రాజ్యాన్ని కోరుకునేవారు. అంటే వారు రావణ రాజ్యంలో ఉండేవారని అర్థము. మనుష్యుల బుద్ధి ఎంత మలినముగా అయిపోయింది. ఏమీ అర్థం చేసుకోరు. స్వర్గం ఎప్పుడు ఉండేదో ఎవ్వరికీ తెలియనే తెలియదు. లక్ష్మి-నారాయణులు ఉండి 5,000 సంవత్సరాలు అయ్యింది, ఇది ఎవ్వరికీ తెలియదు. సత్యయుగము ఆయువు లక్షల సంవత్సరాలని అంటారు. అర్ధకల్పం జ్ఞానము, అర్ధకల్పం భక్తి, మళ్ళీ ఎప్పుడైతే ప్రపంచం పాతదిగా అవుతుందో, అప్పుడు వైరాగ్యం కలుగుతుంది. ఈ నరకం నుండి మనసును తొలగిస్తారు.

మీరు ఇక్కడ కూర్చుని చాలా సంపాదిస్తారు. తండ్రి అంటారు - మీరు చక్రవర్తి రాజులుగా అవుతారు. ఇది మీ అంతిమ 84వ జన్మ, వినాశనం ఎదురుగా నిలబడి ఉంది. మృత్యులోకం వినాశనమై అమరలోకం యొక్క స్థాపన జరుగుతుంది. అమరనాథుడైన బాబా ద్వారా మనం సత్య-నారాయణునిగా అయ్యే సత్యమైన కథను వింటున్నాము. ఇది ఒక కథ. శాస్త్రాలు మొదలైనవాటిని ఎన్నో తయారుచేసారు. కోట్లు-పదమాల రూపాయలను ఖర్చు చేస్తారు. అదంతా అసత్యము. తండ్రి సత్యం తెలియజేసి సత్యఖండం యొక్క స్థాపన చేస్తారు. ఎంత మంచి రీతిలో అర్థం చేయించడము జరుగుతుంది. ఎలాంటి అబలలు, వేశ్యలు, అహల్యలు అయినా సరే, ఆ స్వర్గానికి యజమానులుగా అవ్వవచ్చు. ఇప్పుడు మీ వద్ద ఏం ఉంచుకున్నారు? అమెరికాలో ఏముంది? పెద్ద-పెద్ద మహళ్ళు ఉన్నాయి. అవైతే ఇప్పుడు ఇక కూలిపోనున్నాయి. స్వర్గంలోనైతే అపారమైన ధనం ఉండేది. ఇక్కడైతే ధనమే లేదు. అమెరికాలోని వైట్ హౌస్ ను ఏం దోచుకుంటారు? అందులో ఏమీ లేదు. అక్కడ సత్యయుగంలోనైతే అతి పేదవాని మహలు కూడా ఇక్కడ ఉన్నవాటికన్నా బాగుంటుంది. వెండి, బంగారము పూత వేయబడి ఉంటుంది. అక్కడంతా చౌకగా ఉంటుంది, అందరికీ తమ భూమి ఉంటుంది.

సుదాముని ఉదాహరణ ఉంది... భక్తి మార్గంలో రెండు పిడికెలు ఈశ్వరార్థము ఇస్తూ వచ్చారు. కొందరు 5-10-100 రూపాయలు కూడా దానం చేస్తారు, దానికి ప్రతిఫలంగా మరుసటి జన్మలో లభిస్తుంది, అందుకే మనుష్యులు దాన-పుణ్యాలు మొదలైనవి చేస్తారు. ఎవరైనా హాస్పిటల్ తెరిస్తే మరుసటి జన్మలో మంచి ఆరోగ్యం లభిస్తుంది. ఏ అనారోగ్యము ఉండదు. ఎవరైనా కాలేజీ నిర్మిస్తే మరుసటి జన్మలో చదువుకొని తెలివైనవారిగా అవుతారు. ఒక్క జన్మ ఫలము మరుసటి జన్మలో లభిస్తుంది. ఇప్పుడు పరమపిత పరమాత్మ, నిరాకారుడైన తండ్రి అయితే దాత. తండ్రి అంటారు - పిల్లలూ, ఒక హాస్పిటల్ మరియు కాలేజీని తెరవండి, ఇందులో అనేకుల కళ్యాణము జరుగుతుంది. దానికి ఫలము మీకు 21 జన్మల కోసం లభిస్తుంది. అది ఇన్ డైరెక్ట్ ఒక్క జన్మ కోసము, ఇది డైరెక్ట్, 21 జన్మల కోసం ప్రారబ్ధము లభిస్తుంది ఎందుకంటే ఇప్పుడు తండ్రి డైరెక్టుగా కూర్చున్నారు. మీదంతా సమాప్తం కానున్నదని అర్థం చేయిస్తారు. మహళ్ళు అన్నీ మట్టిలో కలిసిపోతాయి, అందుకే ఇప్పుడు భవిష్యత్తు యొక్క సంపాదన చేసుకోండి, అది మీకు ఉపయోగపడుతుంది. ఎవరు వచ్చినా సరే, వారికి మార్గం తెలియజేయండి, తండ్రిని స్మృతి చేసినట్లయితే మీ తుప్పు తొలగుతుంది. వారు పారలౌకిక తండ్రి. తండ్రి అంటారు, శ్రీమతంపై నడవడముతో మీరు స్వర్గానికి యజమానులుగా, పారసబుద్ధి కలవారిగా అవ్వగలరు. ఎన్ని యుక్తులను కూడా అర్థం చేయిస్తూ ఉంటారు. ప్రతి ఒక్కరి కర్మ యొక్క లెక్కాచారాలు ఎవరివి వారివి ఉంటాయి. తండ్రి కర్మ-అకర్మ-వికర్మ యొక్క గతులను కూర్చుని అర్థం చేయిస్తారు. ఏదైనా కష్టం ఉంటే సర్జన్ వద్దకు వచ్చి శ్రీమతము తీసుకోండి. అహల్యలకు, గూనివారికి... అందరికీ ఈ మార్గం తెలియజేయాలి. పవిత్రతపైనే హంగామాలు జరుగుతూ వచ్చాయి. విషం ఇవ్వకపోతే కొట్టడము మొదలుపెడతారు. ఇంటి నుండి బయటకు పంపించేస్తారు. ఎన్ని హంగామాలు చేస్తారు. బాబా అంటారు, ఈ జ్ఞాన యజ్ఞంలో అసురుల విఘ్నాలు చాలా కలుగుతాయి. అబలలపై అత్యాచారాలు చాలా జరుగుతాయి, ఇతర సత్సంగాలలో ఎప్పుడూ అత్యాచారాలు జరగవు. ఇక్కడ విఘ్నాలు వస్తాయి. బాబా అంటారు - ఎంతమంది పతితులుగా అయిపోయారు. ఇప్పుడు మీరు పావన ప్రపంచానికి యజమానులుగా అయ్యేందుకు పవిత్రంగా అవుతారు. తండ్రి యొక్క ఆజ్ఞ ఉంది, ఈ అంతిమ జన్మ పవిత్రంగా అయి నన్ను స్మృతి చేసినట్లయితే వికర్మలు వినాశనమవుతాయి. దీని పేరే ఉంది సహజ రాజయోగము, ఇంకే శాస్త్రములోనూ ఈ యుక్తి లేదు. గీతలో దేహం యొక్క అన్ని ధర్మాలను త్యాగం చేసి తండ్రినైన నన్ను స్మృతి చేయండి అని ఉంది. ఇప్పుడు శ్రీకృష్ణుడు భగవంతుడైతే కారు. ఆత్మలందరికీ తండ్రి అయిన భగవంతుడు ఒక్కరే. శరీరాన్ని లోన్ గా తీసుకున్నారు, ఇది భాగ్యశాలి రథము. నా శరీరాన్ని భగవంతుడు ఉపయోగించుకుంటున్నారని వీరికి సంతోషమైతే కలుగుతుంది. ఈ శరీరములోకి తండ్రి వచ్చి అందరి కళ్యాణము చేస్తారు. అంతేకానీ, ఎద్దు మొదలైనవి లేవు. ఈ విషయాలను కొత్తవారు ఏం అర్థం చేసుకుంటారు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఈ అంతిమ జన్మలో సంపూర్ణ పవిత్రంగా అయి తండ్రి స్మృతిలోనే ఉండాలి. ఈ పతిత ప్రపంచం నుండి మనసును తొలగించి వేయాలి.

2. స్వదర్శన చక్రధారిగా అవ్వాలి. హాస్పిటల్ మరియు కాలేజీని తెరిచి అనేకుల కళ్యాణం చేయాలి. ప్రతి అడుగులోనూ సుప్రీం సర్జన్ నుండి శ్రీమతం తీసుకోవాలి.

వరదానము:- దివ్య బుద్ధి ద్వారా త్రికాలదర్శి స్థితిని అనుభవం చేసే సఫలతా మూర్త భవ

బ్రాహ్మణ జన్మ యొక్క విశేషమైన కానుక దివ్య బుద్ధి. ఈ దివ్య బుద్ధి ద్వారా తండ్రిని, స్వయాన్ని మరియు మూడు కాలాలను స్పష్టంగా తెలుసుకోగలరు. దివ్య బుద్ధితోనే స్మృతి ద్వారా సర్వ శక్తులను ధారణ చేయగలరు. దివ్య బుద్ధి త్రికాలదర్శి స్థితిని అనుభవం చేయిస్తుంది, వారి ముందు మూడు కాలాలు స్పష్టంగా ఉంటాయి. ఏం ఆలోచించినా, ఏం మాట్లాడినా, ముందు వెనుక ఆలోచించి, అర్థము చేసుకొని చేయండి అని అంటారు కూడా. పరిణామం తెలుసుకొని కర్మ చేయడంతో సఫలత తప్పకుండా లభిస్తుంది.

స్లోగన్:- యథార్థమైన నిర్ణయం ఇవ్వాలంటే ఆత్మిక నషా ద్వారా నిశ్చింత స్థితిలో స్థితులవ్వండి.